అర్హులైన ఆయాలకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా అర్హులైన ఆయాలకు వెంటనే ఉద్యోగోన్నతులు ఇవ్వాలని జిల్లా ఐసిడిస్ పీడీకి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.మనోహర్ వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా కడపలో చాలాచోట్ల అర్హత ఉన్నా ప్రమోషన్స్ ఇవ్వలేదని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో చాలా చోట్ల ఆయాలు లేరని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 13 ప్రాజెక్టులలో ఇదే పరిస్థితి ఉందని చెప్పారు. ఒకపక్క రాజకీయ వేధింపులు, మరో పక్క ప్రమోషన్లు ఇవ్వకపోవడం, అంగన్వాడీ సెంటర్‌లో హెల్పర్స్ లేకపోవడం వల్ల అంగన్వాడీ వర్కర్స్ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు. వెంటనే ప్రమోషన్స్ ఇచ్చి హెల్పర్స్‌ను రిక్రూట్ చేయాలని కోరారు. స్పందించిన పీడీ అర్హులైన వారందరికీ వెంటనే ప్రమోషన్లు ఇస్తామని తెలిపారు. ఖాళీలను బట్టి నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

12వ పిఆర్‌సిని అమలు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా

12వ పిఆర్‌సిని తక్షణం అమలు చేయాలని, అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2023 జులై ఒకటవ తేదీ నుంచి 12వ పిఆర్‌సిని అమలు చేయాల్సినప్పటికీ అమలు చేయడంలో పాలకులు వైఫల్యం చెందారన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల 11వ పిఆర్‌సిలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పూర్తిగా నష్టపోయారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పిఆర్‌సి కమిషన్ ను నియమించినప్పటికీ, అమలు చేయడంలో చిత్తశుద్ధిని ప్రదర్శిం చలేద న్నారు. అమలు జాప్యం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతు న్నారన్నారు. గత ప్రభుత్వం నియమించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ కమిషన్ బాధ్యతల నుంచి వైదొలగినందున పిఆర్‌సి అమలులో మరింత జాప్యం జరిగే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాప్యాన్ని నివారించేందుకు తక్షణమే దసరా కానుకగా 30 శాతం మధ్యంతర భ ృతిని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యంతర భృతిని అమలు చేయడంతో పాటు పిఆర్సి నూతన కమిషన్ నియామకం చేపట్టాలని కోరారు. ఉద్యోగుల అండ దండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా గత పిఆర్‌సిలో జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని మెరుగైన ఫిట్మెంట్‌ను ప్రకటించాలని కోరారు. దీంతోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ రుణాలు, ఎపిజిఎల్ఐ రుణాలు, తుది చెల్లింపులు, సరెండర్ లీవ్ బకాయిలు, గత పిఆర్‌సి బకాయిలతో పాటు, డిఎ బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న రెండు డిఎలను దసరా కానుకగా విడుదల చేయాలని కోరారు. ఈనెల 10న నిర్వహించబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆ మేరకు చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ పాల్గొన్నారు.

ఖైదీలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప

మహిళా ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి

మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీల ఆరోగ్యం విషయాల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్తలు వహించాలి అని అధికారులను సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆదేశించారు. సోమ వారం కడప నగరంలోని పురుషుల, మహిళల కేంద్ర కారాగారాలను జడ్జి సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ సహాయం, రక్షణ సలహా వ్యవస్థ, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. మందులను సక్రమంగా వాడాలి అని సూ చించారు. భోజనం సదుపాయాలు పరిశీలించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, ప్రిసన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ మొదలగు అంశాలను వివరి ంచారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెర్ ఆఫ్ ప్రిజం జవహర్ బాబు, రమేష్ బాబు, వైద్యాధికారి వినయ్ బాబు, సూపరింటెండెంట్ కృష్ణవేణి, డిప్యూటీ జైలర్, మహిళా పారా లీగల్ వాలంటరీలు, సిబ్బంది, పురుష మహిళ ఖైదీలు పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా సరస్వతి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-చెన్నూరు

తహశీల్దార్‌గా సరస్వతి సోమవారం బాధ్యతలు స్వీరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న జీవన్ చంద్రశేఖర్ బదిలీపై కడప కలెక్టరేట్‌కు వెళ్లారు. ఖాజీపేట మండలంలో తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న సరస్వతి చెన్నూరుకు బదిలీ అయ్యారు. ఈమె గతంలో కమలాపురం తహ శీల్దారుగా విధులు నిర్వహించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

రామనపల్లె కార్యదర్శిగా గురువేశ్వరరావు

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలోని రామనపల్లె గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఎం గురువేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు, మైదుకూరు మండలం అన్నలూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆయన రామనపల్లె గ్రామ కార్యదర్శిగా నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఆయన మైదుకూరు మండలం అన్నలూరు గ్రామ పంచాయతీకి బదిలీ అయ్యారు. తిరిగి ఆయన మళ్లీ రామనపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఇక్కడికి బదిలీపై రావడంతో పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి గురువేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు, ఒత్తిళ్లు లేకుండా పనిచేశానని చెప్పారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

వల్లూరు ఎంపిడిఒగా రఘురాం

ప్రజాశక్తి - వల్లూరు

నూతన ఎంపిడిఒకు పూలబొకే అందజేస్తున్న సిబ్బంది

వల్లూరు ఎంపిడిఒగా సోమవారం జి.వి రఘురాం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఇఒపిఆర్‌డి, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు బోకేలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులతో కలిసి మండలాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. విధుల్లో అందరూ పారదర్శకంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఇఒసార్‌డి ప్రసాద్, మురళీకృష్ణ, ,దావూద్ పాల్గొన్నారు.

సిద్దవటం ఎంపిడిఒగా ఫణి రాజకుమారి

ప్రజాశక్తి - సిద్ధవటం

మండల అభివ ృద్ధి అధికారిగా అన్నమయ్య జిల్లా రాజంపేట నుంచి మండల అభివృద్ధి అధికారిగా ఫణి రాజకుమారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహిస్తున్న జవహర్ బాబు గాలివీడు మండడానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా తాగునీటి సమస్య ఎక్కడైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామపంచాయతీలో ఉన్న కార్యదర్శులు ప్రజా సమస్యలు తెలుసుకొని సమస్యలు పరిష్కరించాలని ఆమె సూచించారు.

కుంకుల రాంబాబుకు డాక్టరేట్

ప్రజాశక్తి -గోపవరం

బద్వేల్ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ కొంకుల రాంబాబుకు మనం ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చక్రవర్తి హైదరాబాద్‌లోని ఆర్‌టిసి క్రాస్ రోడ్డులో కల్చరల్ హాల్‌లో ఆదివారం డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేశారు. పలువురు ఆయన స్నేహితులు సహచరులు శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర ఆలయంలో డాక్టర్ కొంకుల రాంబాబు కుటుంబ సభ్యులకు ఆలయంలో పూజలు నిర్వహించి అభినందనలు తెలిపారు. అనంతరం డాక్టర్ కొంకుల రాంబాబు మాట్లాడుతూ మనం ఫౌండేషన్ వారు తనకు డాక్టరేట్ ప్రదానం చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వారి అభిమానులు స్నేహితులు బంధుమిత్రులు పలువురు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎసిఎ అండర్ – 14 ప్లేట్ గ్రూప్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో ప్రారంభమైన మ్యాచ్‌లో పి. రాజ్ మోహన్ డబల్ సెంచరీ చేయడంతో ప్రకాశం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 405 పరుగుల భారీ స్కోరు సాధించింది. కడప, ప్రకాశం జట్ల మధ్య మ్యాచ్ సోమవారం కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు 90.0 ఓవర్లలో మొదటి ఇన్నింగ్స్ లో 8 వికెట్ల నష్టానికి 405 పరుగులు చేసింది. ఆ జట్టులోని పి. రాజ్ కుమార్ బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించాడు. 220 బంతులను ఎదుర్కొని 33 బౌండరీల సహాయంతో డబల్ సెంచరీ (208 పరుగులు) చేశాడు. మరో బ్యాట్‌మెన్ ఆర్. హేమంత్ రాయల్ 107 పరుగులు (సెంచరీ) చేశాడు. కడప జట్టులోని సాయి క ృష్ణ చైతన్య 3, అజ్జత్ అలీ ఖాన్ రెండు వికెట్లు తీసుకున్నారు. కెఎస్ఆర్ఎమ్ క్రికెట్ మైదానంలో వెస్ట్ గోదావరి, చిత్తూరు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన వెస్ట్ గోదావరి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 62.0 ఓవర్లలో 120 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని రిత్విక్ రెడ్డి 41 (నాట్ అవుట్), జితేష్ సాయి వల్లభన్ 24 పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని తేజేష్ అదు ్భతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. మోహిత్ సాయి 2, దినేష్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 37.5 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. ఆ జట్టులోని శ్రీవంత్ రెడ్డి 52 (నాట్ అవుట్), తనీశ్వర్ టెండూల్కర్ 27 (నాట్ అవుట్) పరుగులు చేశారు. వైఎస్ఆర్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో విశాఖపట్నం, ఈస్ట్ గోదావరి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఈస్ట్ గోదావరి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 66.2 ఓవర్లలో 259 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని కార్తీక్ 109 పరుగులు (సెంచరీ) చేశాడు. క ృష్ణ సాకేత్ రెడ్డి 129 (సెంచరీ) పరుగులు చేశాడు. విశాఖపట్నం జట్టులోని మనోజ్ నాయుడు 3, ప్రఖ్యాత్ వర్మ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 23.0 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. ఆ జట్టులోని తమన్ రెడ్డి 48, ముఖేష్ కుమార్ 33 పరుగులు చేశారు.

ఆంధ్ర రంజీ జట్టుకు రఫీ ఎంపిక

ప్రజాశక్తి - కడప

ఆంధ్ర రంజీ జట్టుకు కడపకు చెందిన ఎస్.ఎం.డి రఫీ ఎంపికయ్యారు. ఈ నెల 11 నుండి నాగపూర్‌లో జరిగే రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో రఫీ ఆంధ్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఆంధ్ర రంజీ జట్టుకు కడప నుంచిరఫీ ఎంపిక కావడం పట్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. భరత్ రెడ్డి, కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

కెఎస్ఆర్ఎంలో ఇస్రో స్పేస్ వీక్

ప్రజాశక్తి -కడప అర్బన్

ఇస్రో స్పేస్ వీక్‌ను ప్రారంభిస్తున్న షార్ డైరెక్టర్

కెఎస్ఆర్ఎం, ఇస్రో సంయుక్తంగా ఈ నెల 7 నుంచి 9 వరకు కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో వరల్డ్ స్పేస్ వీక్– 2024 కార్య క్రమంలో భాగంగా స్పేస్ – వెదర్ చేంజ్ అనే థీమ్‌తో సోమవారం అట్ట హాసంగా ప్రారం భిం చారు. ముఖ్య అతిథులుగా షార్ డైరెక్టర్ రమేష్ బాబు, ఎస్.ఎస్.మురళి, ఎపిపిబి జోనల్ ఆఫీసరు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి స్పేస్ వీక్ ఎగ్జిబిషన్ వల్ల పిల్లలకు సృజనాత్మక ఆలోచనలు ఉద్భవించే ఆకాశం ఉంటుందని, దీంతోపాటు వారి ఆలోచనా విధానం పరిశోధన వైపు అడుగులు వేయడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా సైన్స్ ఎగ్జిబిషన్, ఎలక్యూషన్, ఎస్సే రైటింగ్, షార్ట్ ఫిల్మ్, సైన్స్ మోడల్స్ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. 1వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థుల వరకు అందరూ పాల్గొనవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లాలోని వివిధ స్కూల్స్, కళాశాల నుంచి 2000 మందికి పైగా ఇస్రో ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. 25 మంది ఇస్రో సైంటిస్టులు సహాయసహకారాలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ టి.ఎన్. ప్రసాద్, కల్చరల్ క్లబ్ కో –ఆర్డినేట్ డాక్టరు వీర శంకర్, కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేట్ సురేష్ బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపిలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు చేరిక

ప్రజాశక్తి -కమలాపురం టౌన్ : నగర పంచాయతీలో వైసిపికి పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కమలాపురం నగర పంచాయతీకి చెందిన మున్సిపల్ చైర్మన్ మార్పూరితోపాటు నలుగురు కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. సోమవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తానరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. చైర్మన్‌తోపాటు 3, 7, 11, 17 వార్డు కౌన్సిలర్లు రాజేశ్వరి, షేక్. నూరి, నాగమణి, ఝాన్సీ చేరారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విధానాలను నచ్చక వైసిపిని వీడి టిడిపిలో చేరామన్నారు. అభివృద్ధి ధ్యేయంగా తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.



టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

పాపాఘ్నికి కృష్ణా జలాలు!

టిఎంసి నీటి విడుదలకు కసరత్తు
40 గ్రామాలకు తాగునీటి ఉపశమనం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పాపాఘ్ని నదికి కృష్ణాజలాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ ఏడాది ఆశాజనక వర్షపాత లేమి కారణంగా సాగు చేసిన పంటలు ఎండుదశకు చేరుకున్న సంగతి తెలిసిందే. కమలాపురం నియోజకవర్గ పరిధిలోని వీరపునాయునిపల్లి, పెండ్లిమర్రి, వల్లూరు, కమలాపురంలో తాగు, సాగునీటి అవసరాలపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించింది. జిల్లా నీటిపారుదలశాఖ ఇంజినీరింగ్ అధికారులు గండికోట జలాశయం నుంచి 800 క్యూసెక్కుల చొప్పున ఒక టిఎంసి నీటి విడుదలకు కసరత్తు చేశారు. గండికోట జలాశయం నుంచి జిఎన్ఎస్ఎస్ కాల్వ ద్వారా పాపాఘ్ని నదికి నీటిని మళ్లించనున్నారు. గండికోట నుంచి పాపాఘ్ని నది ద్వారా ఆదినిమ్మాయపల్లి బ్యారేజ్ వరకు కృష్ణాజలాలు ప్రవహించనున్నాయి. జిఎన్ఎస్ఎస్ కాల్వలోని పెండింగ్ లైన్ల మరమ్మతు పనులను శరవేగంగా చేపడుతున్నారు. బుధవారం నాటికి పెండింగ్ పనుల్ని పూర్తి చేసి నీటిని విడుదల చేయనున్నారు. కమలాపురం నియోజకవర్గ పరిధిలోని వీరపునాయునిపల్లి, కమలాపురం, పెండ్లిమర్రి, వల్లూరు మండలాలకు ఉపశమనం లభించనుంది. సదరు నాలుగు మండలాల పరిధిలోని 20 చెరువులు జలకళ సంతరించుకోనున్నాయి. ఫలితంగా నాలుగు మండలాల పరిధిలోని 30 వేల ఎకరాల్లో 15 వేల ఎకరాలకు సాగు నీరు అందడంతోపాటు 40 గ్రామాలకు తాగునీటి సదుపాయం లభించనుంది.

నాణ్యమైన టమోటాలు సరఫరా చేయాలి

డిఆర్‌ఒకు విన్నవిస్తున్న దస్తగిరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప రైతు బజార్‌లో నాణ్యమైన టమోటాలను సరఫరా చేయడంలో మార్కెటింగ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఎపి రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి తెలిపారు. సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్‌ఒకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఆదివారం కడప రైతు బజార్‌కు 2 వేల కిలోల టమోటాలు వచ్చాయని పేర్కొన్నారు. అవి మొత్తం కుళ్లిపోయి, నాసిరకంగా ఉన్నాయని, వాటిని వినియోగదారులకు కిలో రూ. 45 విక్రయిస్తున్నారని వాపోయారు. ప్రజలు వాటిని కొనుగోలు చేయకుండా తిరస్కరించారని తెలిపారు. మార్కెటింగ్ శాఖ అధికారులు నాణ్యమైన సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించారని చెప్పారు. కిలో రూ.45 టమోటాలు మదనపల్లి కాంట్రాక్టర్ నుంచి కొనుగోలు చేసిన పుచ్చిపోయిన, కుళ్లిపోయిన నాసిరకం టమోటాలు సరఫరా చేశారని పేర్కొన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు రైతు బజార్‌కి వచ్చిన లారీలో నాసిరకం టమోటాలు తెలిసి కూడా వాటిని వెనక్కు పంపకుండా మార్కెటింగ్ శాఖ అధికారులు రైతు బజార్లో దించడం పట్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. మార్కెటింగ్ శాఖ అధికారులు నష్టం వస్తుందని తెలిసి రైతు బజార్లో ఉన్న వ్యాపారస్తులకు, కూరగాయల అమ్మే రైతులకు టమోటాల బాక్స్ రూ.1200 అంట కట్టారని చెప్పారు. ఒక్కో బాక్స్‌లో ఆరు, ఏడు కిలోలు నష్టం వాటిల్లిందని తెలిపారు. మార్కెటింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కడప రైతు బజార్ఃకు పుచ్చిపోయిన, కుళ్ళిపోయిన టమాటాలు వచ్చాయన్నారు. తక్షణమే వీటిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.

బంజరు భూములను కేటాయించాలి

ప్రజాశక్తి - సిద్ధవటం : మండలంలోని మాధవరం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎస్‌కె నగర్‌కు చెందిన దళిత కుటుంబాలు పెద్దపల్లి గ్రామ సర్వే నెంబర్ 937లో సుమారు పదేళ్ల కిందట ఏడవ భూ పంపిణీలో భాగంగా దళితులకు 75 ఎకరాల బంజరు భూములను ఇవ్వడానికి అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం తెలిపిందని, తమకు ఆ భూములను కల్పించాలని సోమవారం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత మహిళలు మాట్లాడుతూ ఇంతవరకు బంజరు భూములను చూపించకుండా రెవెన్యూ అధికారులు సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని వాపోయారు. కనీసం డికెటి పట్టాలు కూడా మంజూరు చేయలేదని పేర్కొన్నారు. దళితులకు కేటాయించిన రెవెన్యూ శాఖ చెందిన ప్రభుత్వ భూములనుచ, అటవీ శాఖకు బదిలీ చేయాలని మండల, జిల్లా స్థాయి అధికారులకు గతంలో విన్నవించుకున్నామని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి తమ జీవనోపాధుల కోసం కేటాయించిన భూములను కేటాయించాలని, లేకపోతే ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

వైవీయూ బిటెక్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొద్దుటూరు, ఇంజినీరింగ్ కళాశాల బిటెక్ 2,4, సెమిస్టర్, బిటెక్ డిప్లొమా 4వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. క ృష్ణారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్.ఈశ్వర్‌రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయరాంరెడ్డితో కలిసి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటెక్ ఫస్ట్ ఇయర్ రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో సివిల్ ఇంజినీరింగ్11.11శాతం, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ 94.29 శాతం, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ 20 శాతం, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ 46.43 శాతం, మెకానికల్ ఇంజినీరింగ్ సున్నా శాతంఫలితాలు వచ్చాయని వివరించారు. అన్ని అన్ని సబ్జెక్టులు కలిపి 59.04 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. నాలుగో సెమిస్టర్ బిటెక్ సెకండ్ ఇయర్ సివిల్ ఇంజినీరింగ్‌లో 22.22శాతం, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ 86.11 శాతం, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ 20 శాతం, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ 72.97 శాతం, మెకానికల్ ఇంజినీరింగ్ సున్నా శాతం, ఫలితాలు వచ్చాయని వివరించారు. అన్ని బ్రాంచీలకు కలిపి 62.38 శాతం ఫలితాలు వచ్చేయన్నారు. ఈ సందర్భంగా పరీక్షల విభాగాన్ని విసి ఆచార్య కృష్ణారెడ్డి అభినందించారు.

పాత కమీషన్‌ను కొనసాగించాలని వినతి

ప్రజాశక్తి - కడప సిటీ

వినతి పత్రం అందజేస్తున్న ఎల్ఐసి ఏజెంట్లు

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండయా(ఎల్ఐసి) ఇస్తున్న కమిషన్ తగ్గియడంపై కడప బ్రాంచ్ మేనేజర్ శ్రీనాథ్‌రెడ్డికి, కడప స్లాట్ లైట్ మేనేజర్ వెంకటకృష్ణకు ఏజెంట్లు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సంర్భంగా ఏజెంట్ నిత్యానందరెడ్డి మాట్లాడుతూ ఏజెంట్లకు ఇస్తున్న కమీషన్ తగ్గించడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ధరలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. తమకు ఇస్తున్న పాత కమీషన్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏజెంట్లు ఈశ్వర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, మాధవి ఇస్మాయిల్, రాజేంద్ర, చీర్ల చెన్నయ్య యాదవ్, కె. వెంకటేశ్వర్లు, వీరభద్రుడు. మల్లికార్జున పాల్గొన్నారు.

శనగ విత్తనాల కోసం నమోదు

ప్రజాశక్తి - వల్లూరు

విత్తనాల కోసం నమోదు చేసుకుంటున్న రైతులు

మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో శనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభ మైందని మండల వ్యవ సాయ అధికారి సాయి జ్యోతి తెలిపారు. సోమ వారం ఆమె మాట్లాడుతూ శనగలు క్వింటా పూర్తి ధర రూ. 9400 అని, ప్రభుత్వ రాయితీ రూ. 2350, రైతు వాట కుంట ధర రూ. 7050గా నిర్ణయించామని తెలిపారు. శనగ విత్తనాలు కావాల్సిన రైతులు మీ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో సంప్రదించి పట్టాదారు భూమి పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తీసుకువెళ్లి బయోమెట్రిక్ ద్వారా విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎకరాకు 20 కేజీల బస్తాలు రెండు చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు పది బస్తాలు ఇస్తారని చెప్పారు.

కలెక్టర్ స్పందన అభినందనీయం

ప్రజాశక్తి - కడప

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా (పిజిఆర్ఎస్) అందిన వినతులు, ఫిర్యాదుల పట్ల కలెక్టర్ శివశంకర్ లోతేటి తక్షణ స్పందనపై అర్జీదారులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కా వేదిక కార్యక్రమంలో దేవుని కడపకు చెందిన లక్ష్మీ నరసింహ అనే బాలుడికి పెన్షన్‌తో పాటు, కృత్రిమ అవయవం, మూడు చక్రాల మోటారు సైకిల్ ఉచితంగా ఇవ్వాలని విన్నవించారు. ఆ బాలుడి పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించిన కలెక్టర్ తక్షణమే స్పందించారు. త్వరలో ప్రారంభం కాను న్న కొత్త పెన్షన్ పథకంలో వర్తింపజేస్తామని తెలిపారు. సంబంధిత సంస్థ ప్రతి నిధులతో మాట్లాడి కుత్రిమ అవయవాలను కుడా అందేలా చూస్తామన్నారు. త్రీవీలర్ మోటార్ సైకిల్ కొనుగోలుకు మిగతా 50 శాతం స్వంత డబ్బులు ఖర్చు వెచ్చిస్తే మిగతా 50 మొత్తాన్ని తాము భరిస్తామని హామీఇచ్చారు. దీంతో ఆ బాలుడి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు క ృతజ్ఞతలు తెలియజేశారు.

ఒంటరి మహిళకు రేషన్ సాయం ..కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన గ్రీవిన్స్ సెల్ కార్యక్రమంలో దువ్వూరు మండలం క్రిష్ణంపల్లికి చెందిన పి. భాగ్యలక్ష్మి తాను ఒంటరి మహిళనని, తనకు సపరేటుగా రేషన్ కార్డు సదుపాయం కల్పించాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఆమె పరిస్థితిని అర్థం చేసుకున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి తక్షణమే స్పందిస్తూ ప్రస్తుతం రేషన్ కార్డు సపరేషన్ ఆప్షన్ లేదని, అంతవరకు తన స్వంత ఖర్చుతో బియ్యం, సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ అధికారితో మాట్లాడి ఆమెకు రైస్ ప్యాకెట్, సరుకులను అందజేశారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో కొనసాగుతున్న పనులను కార్పొరేషన్ కమిషనర్ కె. రాకేష్ చంద్రం మార్నింగ్ విజిట్‌లో భాగంగా సోమవారం పరిశీలించారు. పాత మున్సిపల్ ఆఫీస్‌లో ఉన్న వెహికల్ డిపో, మాసాపేట సర్కిల్ సానిటేషన్, ఇంజినీరింగ్ విభాగా అధికారులతో పరిశీలించారు. పాత మున్సిపల్ ఆఫీస్‌లో ఉన్న వెహికల్ డిపోను పరిశీలిస్తూ అక్కడ ఉన్నటువంటి వాహనాల పట్టికలను తనిఖీ చేశారు. పారిశుధ్య వాహనాలు, డీజిల్టిక్ వాహనాలు, వాటికి కేటాయించిన సమయానికి విధులకు హాజరవుతున్నాయా లేదా అన్న విషయాన్ని గురించి ఆరా తీశారు. వాహనాలకు ఏవైనా మరమ్మతులు ఉంటే వాటిని తక్షణమే రిపేర్ చేయించి ఉపయోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాసాపేట సర్కిల్‌కు వెళ్లే మార్గం శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, చెత్త పాయింట్లు తక్షణమే తొలిగించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగా అధికారులను ఆదేశించారు.

పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి : వ్య.కా.స

ప్రజాశక్తి -గోపవరం

డిటికి వినతి పత్రం అందజేస్తున్న పేదలు

మండల పరిధిలోని పిపి కుంట వద్ద ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని ఏడాదిగా నివాసం ఉంటున్నారని, వారికి పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం గోపవరం తమశీల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుడిసె వాసులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలు నివాసం ఉన్నవారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములకు దొంగ పట్టాలు సృష్టించుకుని అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండా కోట్ల రూపాయలు విలువైన స్థలాలు స్వాధీనం చేసుకున్నారని, ఆ స్థలాలను ప్రభుత్వ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్‌లో ఉన్న నకిలీ పేర్లను వెంటనే తొలగించాలన్నారు. దొంగ పట్టాల పైన సమగ్రంగా విచారించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసింహ, కదరయ్య, లావణ్య, సుబ్బలక్ష్మమ్మ, చంద్రమ్మ, బాషా పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి- కమలాపురం టౌన్ : నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి 8 మంది బాధిత కుటుంబాలకు సిఎం సహాయ నిధి చెక్కులను స్థానిక టిడిపి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఏ. ఉత్తమా దేవికి రూ.23,920, పి. శివరామి రెడ్డి రూ. 59,465, బి. వీర స్నేహారెడ్డికి రూ. 68,577, పి.పార్వతమ్మకు రూ. 4,32,91.00, కె. గంగాదేవికి రూ.1,00,000, వెంకట సుబ్బయ్యకు, రూ. 1,28,334.00, యం. పద్మావతికి రూ. 86,630, డి. శోభారాణికి రూ. 1,79,668.00 చొప్పున మొత్తం రూ. అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న హరిప్రసాద్‌రెడ్డి

యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మున్సిపాలిటీలోని స్వయం సహాయక సంఘాల 2047 యాక్షన్ ప్లాన్‌పై అధికారులు సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సిఎంఎం హరిప్రసాద్‌రెడ్డి, సిఒలు రామాంజనేయులు, నాగలక్ష్మి ఆధ్వర్యంలో పొదుపు సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. సంఘాల అభివృద్ధి, అందులోని మహిళల పురోభివృద్ధి ఏ విధంగా ఉండాలి.. అందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై సమగ్రంగా చర్చించారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను సంఘంలోని సభ్య మహిళల ద్వారా ఎలా తిరిగి కట్టించాలి. వారి అభివృద్ధికి బ్యాంకుల నుంచి ఏ విధంగా రుణాలను మంజూరు చేయించాలి వంటి అంశాలను గురించి చర్చించారు. 2047 సంవత్సరానికి యాక్షన్ ప్లానింగ్‌లో భాగంగా ఈ సంఘాలు ఎలా పురోగతి సాధించాలి.. ఏ స్థాయిలో ఉండాలి అనే అంశాలను పరిగణలోకి తీసుకొని ఆనిమేటర్లకు శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ఆనిమేటర్లు పాల్గొన్నారు.

పలువురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ

ప్రజాశక్తి - చాపాడు

మండలలోని పలువరు పంచాయతీ కార్యదర్శులు బదిలీపై ఇతర మండలాలకు వెళ్లారని సోమవారం ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రామానుజం తెలిపారు. అలాగే వేరే ప్రాంతాల నుండి చాపాడుకు బదిలీపై వచ్చారని తెలిపారు. బద్రిపల్లి పంచాయతీ కార్యదర్శిగా అల్లాడుపల్లిలో పనిచేస్తున్న చంద్రశేఖర్, ఎన్.ఓబాయపల్లెకు పెద్ద గురువలూరు నుండి ధనేశ్వరబాబు, పెద్ద గురువలూరుకు ఎన్ ఓబాయపల్లి నుండి శ్రీనివాసులురెడ్డి, అయ్యవారిపల్లెకు రాజువారిపేట నుండి వేణు, అన్నవరానికి కలసపాడు మండలం నుండి శ్రీనివాస్, చిన్న గురువలూరుకు నంద్యాలంపేట నుండి మాధవి పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. చాపాడు పంచాయతీ కార్యదర్శి ధనుంజయ బాబు ప్రొద్దుటూరు మండలం కల్లూరుకు, మడూరు పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి చౌడూరుకు, విశ్వనాథపురం పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి దువ్వూరు మండలం ఎర్రబల్లికి, కుచ్చు పాప పంచాయతీ కార్యదర్శి అప్సర్ ఉన్నిసా గోపవరం-5కు, చిన్న గురువలూరులో పనిచేస్తున్న వినోద్ పులివెందుల మండలానికి బదిలీపై వెళ్లారని తెలిపారు. చాపాడు సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ చంద్రకాంత్ మఠం మండలం నాగిశెట్టిపల్లెకు, సోమాపురంలో పనిచేస్తున్న సుభాష్ సోమిరెడ్డిపల్లెకు, అల్లాడుపల్లిలో పనిచేస్తున్న శివశంకర్ బద్రిపల్లెకు, భద్రిపల్లెలో పనిచేస్తున్న గోపి మైదుకూరుకు బదిలీపై వెళ్లారని ఆయన వివరించారు.

కరెంటు మీటర్లు ఏర్పాటు చేస్తున్న అధికారులు

ప్రీ పెయిడ్ కరెంట్ మీటర్లు ఏర్పాటు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలోని మున్సిపాలిటీ రూములకు ప్రీ పెయిడ్ విద్యుత్ మీటర్లను అధికారులు అమరుస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలోని మహిళ మార్ట్ కింద వైపున ఉన్న రూములకు ఈ విద్యుత్ మీటర్లను అమర్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా వీటిని అమర్చుతున్నామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో ఉండే వాటికి మాత్రమే వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

అన్నదానం చేస్తున్న నారాయణ, ఆయన కుటుంబ సభ్యులు

అల్లాడుపల్లెలో అన్నదానం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి అన్నదాన సత్రంలో సోమవారం అన్నదానం చేశారు.కార్యక్రమాన్ని ఎమ్ఎల్ఎన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ పెరుగు నారాయణ యాదవ్, లక్ష్మి యాదవ్ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ వీలైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. వీరభద్రస్వామిని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు వెంకటేశ్వరరెడ్డి, వీరారెడ్డి, వీరప్రతాప్, మేకల బాబు, గుత్తి వీరనారాయణ పాల్గొన్నారు.

ఎస్‌విడిసిలో ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థి దశలో తీసుకున్న నిర్ణయాలే ఉన్నత లక్ష్యాలకు చేరుస్తాయని ఉపాధ్యాయ సంఘ వేదిక గౌరవ అధ్యక్షుడు, సస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులు తెలిపారు. సోమవారం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకమైందన్నారు. అంకితభావం, క్రమశిక్షణతోనే విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ మాట్లాడుతూ కళాశాలలో అన్ని రకాల వసతులు కల్పించామన్నారు. విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా బోధన అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఈ పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే నైపుణ్యాలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. జూనియర్, సీనియర్ విద్యార్థులు కలిసి చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహమ్మద్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపల్ శారద, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.రామ్మోహన్, హెచ్ఒడిలు గంగాభవాని, నరేష్, గౌరీ శంకర్, అధ్యాపకులు సురేంద్ర, రెడ్డమ్మ, కరుణ శ్రీ, సురేష్, దావీదు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఒంటేరు శ్రీనివాసులు

జగన్, ఎంపీ క్షమాపణ చెప్పాలి

కత్తులూరు వద్ద నిలిచిపోయిన కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని కత్తులూరు సమీపంలో నిర్మిస్తున్న గాలేరి-నగరి, హంద్రీనీవా కాలువకు సంబంధించి నిలిచిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను సోమవారం ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి పరిశీలించారు. ఇరిగేషన్ డిఇ ప్రదీప్‌రెడ్డితోపాటు ఇతర అధికారులతో కలిసి ఆయన ఎత్తిపోతల పథకానికి సంబంధించిన కాలువను పరిశీలించారు. కాలువ మ్యాప్‌ను పరిశీలించి పనుల నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ పాలనలో గాలేరి-నగరి, హంద్రీనీవా పనులు చేసేందుకు రూ.5 వేల కోట్లు నిధులు మంజూరైనట్లు ఇరిగేషన్ అధికారులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు ఆగిపోయినట్లు వివరించారు. ప్రాజెక్టు పనులు పూర్తయితే రైతులకు, ప్రజలకు నీటి కొరత లేకుండా ఉంటుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. అనంతరం చక్రాయపేట మండలంలోని కాలేటి వాగును కూడా ఎమ్మెల్సీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమెల్సీ మాట్లాడుతూ మాజీ సిఎం జగన్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి రాజకీయ జీవితాన్ని అండగా నిలిచిన పులివెందుల ప్రజలకు వారు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి కాలేటి వాగు ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. పులివెందుల ప్రజలకు మాజీ సిఎం జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గండికోట, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్లకు నీటిని ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. శాసనసభ, శాసనమండలిలో పులివెందుల ప్రాంత సాగునీటి సమస్యలపై చర్చించనున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ చైతన్యరెడ్డి, టిడిపి నేతలు జివి రమణ, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, కావలి భానుకిరణ్, మైసూరారెడ్డి, టిడిపి నేతలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పులివెందుల టౌన్ : ప్రజా సంక్షేమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారి సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. వెంటనే ఎమ్మెల్సీ స్పందిస్తూ అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

చక్రాయపేట : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని కాలేటి వాగు ప్రాజెక్టును సోమవారం ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడుతూ 2020 డిసెంబర్‌లో కాలేటి వాగు ప్రాజెక్టు నుండి వెలిగల్లు అక్కడి నుండి చిన్నమండెం మండలం గాలేరు నగరి, సుజల స్రవంతి కాలువ నుంచి తంబళ్లపల్లె హంద్రీనీవా సుజల స్రవంతి వరకు రూ.5036 కోట్లు మంజూరు చేయగా.. అందులో కేవలం రూ.510 కోట్లు పనులు మాత్రమే జరిగాయన్నారు. దీన్నిబట్టి చూస్తే పులివెందుల నియోజకవర్గ ప్రజలపై ఆయనకు ఎంత అభిమానం ఉందో తెలుస్తోందన్నారు. సిఎంగా ప్రాతినిధ్యం వహించిన పులివెందుల నియోజకవర్గంలో ఇంత మాత్రం పనులు అంటే రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగి ఉంటుందో తెలుస్తోందన్నారు. చక్రాయపేట మండలం చాలా వెనకబడిన ప్రాంతమని, ఈ మండలంలో కాలేటి వాగు ప్రాజెక్టు 1.2 టీఎంసీ నీరు నిలవ చేసే ప్రాజెక్టు అన్నారు. ఇక్కడ నుండి మండలంలో 40 చెరువులకు సాగునీరు అందిస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయన్నారు. ఈ నిర్మాణ పనుల్లో మండలంలోని భూముల్లో పైపులైన్ నిర్మాణ పనులకు సంబంధించి రైతులకు దాదాపు రూ.9 కోట్లు రావాల్సి ఉందని రైతులు పేర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇ ప్రసన్నదేవి, ఎఇలు ప్రదీప్‌రెడ్డి, దాదాపీర్, చైతన్యరెడ్డి, మాజీ ఎంపిటిసి జీవీ రమణ, పులివెందుల నియోజకవర్గం బిసి నాయకులు కృష్ణగిరి రమేష్, టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి, కర్నాటి రేవతి రెడ్డి, కొవ్వూరు మునిరెడ్డి, రాచపల్లి రామసుబ్బారెడ్డి, వేమిరెడ్డి మల్లారెడ్డి, గొందిపల్లి మైసూరారెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

ఇచ్చిన హామీలను అమలు చేయండి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ రాజోలి, కొండాపురం నిర్వాసితులకు పరిహారం ఇప్పించాలన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే కాలం వెళ్లబుచ్చుతున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి చేసిందేమీలేదన్నారు. పెద్దముడియం మండలంలోని రాజోలి నిర్వాసితులకు రూ.24 లక్షలు పరిహారం ఇస్తామని, కొండాపురం మండలం గండికోట నిర్వాసితులకు రూ.12 లక్షల పరిహారం ఇస్తామని చెప్పారన్నారు. ఇప్పటివరకు వాటి ఊసే ఎత్తడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు దాటినా ఎన్నికల ముందు చెప్పిన హామీలు నెరవేర్చకుండా జగన్ ప్రభుత్వంలో లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని మాట దాటేస్తున్నారని తెలిపారు. చేతనైతే జమ్మలమడుగు నియోజకవర్గంలోని రాజోలి ప్రాజెక్టు నిర్వాసితులకు, కొండాపురం గండికోట ప్రాజెక్టు నిర్వాసితులకు చెప్పిన విధంగా ముంపు పరిహారం అందించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశాల్లో తమపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే పరమావధిగా పెట్టుకుని అభివృద్ధి పనుల గురించి ఏమాత్రం పట్టించుకోని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపించి తర్వాత మాట్లాడాలని రామసుబ్బారెడ్డి సూచించారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గిరిధర్‌రెడ్డి, చిన్నకొమెర్ల మోహన్‌రెడ్డి వద్దిరాల ఆంజనేయులు యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఆర్‌టిపిపిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఎపి జెన్‌కో డైరెక్టర్ (థర్మల్) అశోక్ కుమార్‌రెడ్డికి ఎపి ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి, ఆర్‌టిపిపి రీజినల్ యూనియన్ అధ్యక్షుడు వి.గంగయ్య, కార్యదర్శి డి.పుల్లారెడ్డి వినతిపత్రమిచ్చారు. ఆర్‌టిపిపి అతిథిగృహంలో వారు డైరెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు కార్మికుల సమస్యలను విన్నవించారు. కాంట్రాక్టు కార్మికుల్లో అనేక మంది ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా తదితర విద్యార్హతలున్నా అన్ స్కిల్డ్ వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. ఎపి ట్రాన్స్‌కోలో మాత్రం ఐటిఐ ఉన్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇస్తున్నారన్నారు. ఒకే విద్యుత్ సంస్థ జెన్‌కోలో ఒకలా.. ట్రాన్స్‌కోలో మరోలా వేతనాలివ్వడం అన్యామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు 10 నుండి 20 ఏళ్లుగా ఎలాంటి గ్రేడ్ మార్పు జరగలేదన్నారు. పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నందున కార్మికులకు గ్రేడ్స్‌లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు 2022 ఏప్రిల్ నుండి వేతనాలు పెంపుదల చేయాల్సి ఉండగా, 2023 ఆగస్టు నుండి వేతనాలు పెంచారని అన్నారు. 16 మాసాల పిఆర్‌సి అరియర్స్ కూడా చెల్లించాలని కోరుతున్నామన్నారు. పర్మనెంట్ ఉద్యోగులకు విడతల వారీగా అరియర్స్ బకాయిలు చెల్లిస్తున్నారని, కానీ తక్కువ వేతనాలు పొందుతున్న కాంట్రాక్టు కార్మికులకు అరియర్స్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. కార్మికులకు కూడా అరియర్స్ ఇవ్వాల్సిందేనని కోరారు. పది సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న కార్మికులకు ఇచ్చే సర్వీస్ ఇన్సెంటివ్‌ను 2023 ఆగస్టులో తొలగించారని, దాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నామన్నారు.

వినతిపత్రమిస్తున్న యూనియన్ నాయకులు

టిడ్కో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి : సిపిఎం

ఆర్‌డిఒ సాయిశ్రీకి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు గూడెంచెరువు పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీ ప్రాంతంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాస్ కోరారు. ఆ మేరకు సోమవారం ఆయన స్థానిక ఆర్‌డిఒ ఆదిమూలం సాయిశ్రీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ ఆర్‌డిఒకు వివరిస్తూ.. రాజీవ్ కాలనీ ప్రాంతంలో నిర్మించిన టిడ్కో అపార్ట్‌మెంట్‌ను 2015లో రాష్ట్ర వ్యాప్తంగా అప్పటి టిడిపి ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించగా, తర్వాత 2019లో వచ్చిన వైసిపి ప్రభుత్వం వాటిని పేదవారికి పంచకుండా కాలయాపన చేసిందన్నారు. ప్రస్తుతం ఎపిలో మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. టిడ్కో ప్రాంతమంతా ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలతో చిన్నపాటి అడవిని తలపించేలా ఉందని తెలిపారు. ప్రభుత్వ ధనంతో పేద ప్రజల కోసం ఎంతో టెక్నాలజీతో నిర్మించిన టిడ్కో ఇళ్లకు విద్యుత్, మంచినీటి, పైప్‌లైన్ కనెక్షన్లు, డ్రెయినేజీ వ్యవస్థను వెంటనే నిర్మించాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒ ఆదిమూలం సాయిశ్రీ మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, తహశీల్దార్, క్రింది స్థాయి అధికారుల నుంచి తగు పూర్తి సమాచారం తీసుకుని పరిశీలించి, లబ్ధిదారులకు న్యాయం చేకూరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దాసరి విజయ్, వై.అబ్రహం, వై.నరేంద్ర పాల్గొన్నారు.

ఆర్‌డిఒను కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు : జమ్మలమడుగు నూతన ఆర్‌డిఒ సాయిశ్రీని సోమవారం స్థానిక ఎంఆర్‌పిఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్‌డిఒకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత రైల్వే ఎఇ నాగేశ్వరావు, ఉమ్మడి జిల్లా ఎంఇఎఫ్ అధ్యక్షులు పిచ్చికే బాబు, జిల్లా అధ్యక్షులు చిన్నయ్య, పట్టణ అధ్యక్షులు ఓబయ్య, సుబ్బ రాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు జెసి రామంజేయులు, కుమార్, నరసింహుడు పాల్గొన్నారు.

15 నుంచి ఉచిత కోచింగ్

ప్రొద్దుటూరు : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆర్‌ఆర్‌బి, ఎస్ఎస్‌సి పోటీ పరీక్షలకు 15 నుంచి ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, పట్టణ కార్యదర్శి ఒక సం యుక్త ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు వారు కోచింగ్‌కు సం బంధించిన పోస్టర్లను జెవివి కార్యాలయం ఎదుట ఆవి ష్కరించారు. ఆసక్తిగలవారు 97053 333కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. కోచింగ్ ఉదయం 9 గం టల నుంచి ఒంటిగంట వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఉంటుందన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జెవివి సభ్యులు

IN THE COURT OF THE HONORABLE Ist Addl. DISTRICT JUDGE : KADAPA
O.S.No. 40/2022

N.Lakshmi Narayana Naidu, Kadapa.

...వాది

Vs

Akula Hima Bindu and Others.
D2) Akula Hima Swetha, D/o Late Akula Krishna Kumar, Hindu, aged 28 years, R/at D.No.10/99, Devuni Kadapa, Kadapa.

...ప్రతివాదులు

D2రెండవ ప్రతివాదికి దావా నోటీసు

వాది ప్రతివాదులపై Declaration of right and Title దావా దాఖలు చేసి వున్నారు. కనుక మీరు 18.10.2024 తేదీన ఉదయం 10.30గం॥లకు పై కోర్టు హాజరై ఎటు వంటి ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేనియెడల మీపై దావా పరోక్షంగా తీర్మాణించబడును.

//By Order of the Hon'ble Court//

జి.శ్రీనివాసులునాయుడు
ఎ.వి.రమణ
వాది తరపున అడ్వకేటు,
కడప.

నిరుద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, భూపేష్‌రెడ్డి

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని రిపబ్లిక్ క్లబ్‌లో దేవగుడి శంకర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి, కడప పార్లమెంట్ కూటమి ఇన్‌ఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి, బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సి.రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. జాబ్‌మేళాకు 3వేలకు పైగా నిరుద్యోగ యువతీ యువకులు వచ్చారు. దాదాపు 70 కంపెనీలు జాబ్‌మేళాకు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతగల ప్రతి ఒక్కకరికి ఉద్యోగాలు వస్తాయన్నారు. 70 కంపెనీలు కూడా సత్తా కలిగిన వారిని ఎంపిక చేసుకొని ఆర్థిక భరోసా ఇవ్వాల న్నారు. ఎన్‌డిఎ కూటమి నేతలు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డిటిగా బాధ్యతలు స్వీకరించిన హరిబాబు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల డిప్యూటీ తహశీల్దార్‌గా హరిబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయనకు వీఆర్వోలు, సిబ్బంది స్వాగతం పలికారు. ఇక్కడ పనిచేస్తున్న శిరీష అట్లూరు మండలానికి బదిలీ అయ్యారు. హరిబాబు కడప నుంచి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా వరద కిషోర్‌రెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా వరద కిషోర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న రమాకుమారి బదిలీపై చాపాడు వెళ్లారు. బాధ్యతలు అనంతరం వరద కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల వేదికలో రైతులు, ప్రజల వినతులు, ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

రాయితీ శనగలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రభుత్వం రాయితీతో ఇస్తున్న శనగలను రైతులు సద్వినియోగం చేసు కోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శివమోహన్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని అంకాలమ్మ గూడూరులో రాయితీ శనగల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి రైతుకు రాయితీ విత్తనాలను అందజేస్తామన్నారు. ఎకరాకు 40కిలోల చొప్పున విత్తాలని, అప్పుడే మంచి దిగుబడి వస్తుందని ఆయన సూచించారు.

రోడ్లపై జంతువుల సంచారం అరికట్టాలి

ప్రజాశక్తి - మైదుకూరు (చాపాడు)

వినతిపత్రం అందజేస్తున్న రైతు నాయకులు

మైదుకూరు పట్టణ ప్రధాన రోడ్లు, వీధులలో జంతువుల సంచారాన్ని అరికట్టాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎవి రమణ కోరారు. ఆ మేరకు సోమవారం ఆయన మైదుకూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రమిచ్చారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రజలను ప్రమాదాలకు గురిచేస్తూ భయం కల్పిస్తున్న ఆవులు, కుక్కలు, పందులను పట్టణం నుంచి వెలపలకు తరలించాలని కోరారు. రోడ్లపై పెంపుడు జంతువులు తిరుగుతూ వాహనాలకు అడ్డు పడుతున్నాయని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. అలాగే కొంతమంది మానసిక పరిస్థితి సరిగాలేని వారు కర్రలు, రాళ్లతో ప్రయాణికులపై దాడి చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వీధిలైట్లు, రోడ్లు తదితర మౌలిక వసతులు కూడా మెరుగుపరచాలని కమిషనర్‌ను కోరారు. రామ్మోహన్, శ్రీనివాసులు, పాములేటి నరసింహ, రామాంజనేయరెడ్డి, ఇస్మాయిల్, రాజన్న, షామీర్‌బాషా, బిఎల్ రామ్మూర్తి పాల్గొన్నారు.

కందిపప్పు ఇవ్వాలని ప్రజల వినతి

ప్రజాశక్తి - వేముల

వేముల గ్రామంలో కందిపప్పు ఇవ్వడంలేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి ప్రజలకు అందవలసిన నిత్యవసర సరుకులను ఇవ్వాలని రేషన్ డీలర్‌ను నిలదీశారు. ఈ విషయాన్ని తహశీల్దార్ ఇందిరా రాణి దృష్టికి తీసుకెళ్లగా.. కందిపప్పు 45శాతం మాత్రమే కేటాయించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. నిత్యవసర సరుకులు కొరత కారణంగా ఇవ్వలేమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ప్రజలకు ఇబ్బంది జరగకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

బజాజ్ ఫ్రీడమ్ బైక్ ప్రారంభం

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న బజాజ్ షోరూంలో కంపెనీ కొత్త మోడల్ బజాజ్ ఫ్రీడమ్ బైక్‌ను సోమవారం వైసిపి నియోజకవర్గ నాయకులు చింతా నవ జ్యోత్‌రెడ్డి ఆవి ష్కరించారు. కార్యక్రమంలో హేమంత్, నారా యణ పాల్గొన్నారు.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
Original Suit No.694 of 2021.

Between:
Smt. Rachamalla Yamini Devi, Wife of Varra Ravi Sankar Reddy, aged about 52 years, Hindu, working as School Assistant, resident of Plot No.403, Satya Sai Enclave, Aravindra Nagar, Kadapa City and District.

...Plaintiff

Vs

2 Smt. Vallem Lakshmi Devi, wife of Vallem Maheswara Reddy, aged about 53 years, Hindu, house hold, r/at W-23-180, beside Anganwadi Centre, Ramarajupalli Village, Kadapa City and District.
3 Vallem Ravindra, Son of Vallem Maheswara Reddy, aged about 28 years, Hindu, r/at D.No. 73/116-3, Ramarajupalli Village, Kadapa City and District.
4 Vallem Kalpana, Daughter of Vallem Maheswara Reddy, aged about 30 years, Hindu, r/at D.No.73/116-3, Ramarajupalli Village, Kadapa City and District.

...Defendants 2 to 4

ప్రతివాదులు 2 నుండి 4 కి నోటీసులు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదులు 2 నుండి 4 కి హాజరు నిమిత్తము తేదీ. 21/10/2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరొక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
యం. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప.
సెల్-8500271919.